

కవర్ స్టోరీ

# మాయమై పోతున్నడమ్మా..



అది మారుమూల ఊరు కాదు... మహానగరం. నిర్మానుష్యపు సందు కాదు ప్రధాన రహదారి. అర్ధరాత్రి కాదు మిట్ట మధ్యాహ్న సమయం. అందరూ చూస్తుండగా అక్కడ ఓ వ్యక్తి మరొకరిని కత్తితో కసితీరా పొడిచాడు. ఇదేదో క్షణికంగా జరిగింది కాదు. కాసేపు పెనుగులాటతో సాగింది. చుట్టూ గుమిగూడిన డజన్ల కొద్దీ మనుషులు వేడుక చూశారు. జరిగేదంతా ఫొటోలు తీసుకున్నారు. మర్నాడు వార్తాపత్రికల్లో ఈ విషయం గురించి చాలా బాధగా, ఖండనగా శీర్షికలు వచ్చాయి. నిజానికి ఇలా జరగడం మొదటిసారి కాదు. అరుదు కూడా కాదు. అడపాదడపా ఇలాంటి సంఘటనలు వినవస్తూనే ఉన్నాయి. అలాంటి ప్రతీసారీ మానవత్వం ఎలా మంటకలిసిపోతున్నదో అంటూ విశ్లేషణలూ జరుగుతున్నాయి. నిజంగానే మానవత్వం పలచబడిపోతున్నదా! ఫొటోలు తీసుకునే సమయంలో పోలీసులకు ఫోన్ చేసేంత మానవత్వమూ మిగల్లేదా? అన్న ప్రశ్నలకు కొన్ని ఆసక్తికరమైన జవాబులు వినిపిస్తున్నాయి. ఇవి సమాజాన్ని అర్థం చేసుకునేందుకే కాదు... అలాంటి సందర్భంలో మనం ఉన్నప్పుడు ఏం చేయాలో కూడా ఉపయోగపడతాయి.

... కె.సహస్ర